జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 21-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



# డబుల్ బెడ్ ఇళ్లు నిరుపయోగమేనా ?

భువనగిరి టౌన్, మార్చి 20:
పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకం ఆశావాహుల కళ్లకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ఒకవైపు పూర్తయిన ఇండ్లు నిరుపయోగంగా ఉండగా మరోవైపు అర్ధాంతరంగా నిల్చిన మరిన్ని ఇళ్ల సముదాయం పశువుల షెడ్డులా మారింది. ఈ భిన్నమైన పరిస్థితి జిల్లా కేంద్రం భువనగిరిలో నెలకొంది. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన కొత్తలో స్థానిక సింగన్నగూడెంలో నిర్మించిన 444 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీసం, తాగునీరు, విద్యుత, డ్రైనేజీ తదితర ఎలాం టి మౌలికవసతులు కల్పించకుండానే ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల ముందు హడావుడిగా లబ్ధిదారులను ఎంపిక చేసి ఇళ్లను పంపిణీ చేశారు. మౌలిక సదుపాయాల కోసం రూ.4.50 కోట్లతో ప్రతిపాదించారు కూడా. అనంతరం కొలుదీరిన కాంగ్రెస్ ప్రభు త్వం కూడా ఆ ప్రతిపాదనలను సవరిస్తూ త్వరలోనే పనులు పూర్తిచేసి నివాసయోగ్యంగా తీర్చిదిద్ది అప్పగిస్తామని లబ్ధిదారుల్లో ఆశలు రేకెత్తించారు. కానీ నేటికీ సొంతింటి కల నెరవేరని పరిస్థితి ఆ లబ్దిదారులది. ఇదిలా ఉంటే మరింత మందికి సొంతింటిని అందిస్తామని స్థానిక హుస్నేనబాద్ ఇందరిమ్మ కాలనీలో అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రతిపాదించి ప్రారంభించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం పనులు పలు కారణాలతో అర్ధాంతరంగా నిలిచాయి.

4 లో..

ఉగాది పర్వదినాన ప్రతి ఒక్కరికి
6 కేజీల నాణ్యమైన
# సన్న బియ్యం

రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి



# బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్

8 లో..

- ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది
- ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కి తొలిమెట్టు
- రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



10 లో..

# ఎస్సీ కార్పొరేషన్‌కి గ్రహణం తొలిగేదెప్పుడు

## - రాయిరాల సుమన్

**మునగాల మార్చి 20 (ప్రజా జ్యోతి):**
ఎస్సీకార్పొరేషన్ ద్వారా 2014-15, 2016-17 ఆర్థిక సంవత్సరాలలో మాత్రమే లోన్లు నోటిఫికేషన్ ఇచ్చారు , ఇంటర్వ్యూ చేసి అభ్యర్థులను ఎంపిక చేసి నేటికీ లోన్ మంజూరు చేయలేదు అని వెంటనే లోన్ ఇవ్వాలి అని లబ్ధిదారులు పేరం కుమారి గారు అన్నారు. 2017-18, 2018-19, ఆర్థిక సంవత్సరాలలో ఇంటర్వ్యూ లు చేసి కూడా లోన్ మంజురు చేయలేదు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో అర్హులను ఎంపిక చేసి కూడా నేటికీ 5 సంవత్సరాలనుండి సబ్సిడీ విడుదల చేయకుండా ఎస్సీ ప్రజలని నాటి నేటి ప్రభుత్వాలు హరిగోసలు పెడుతూన్నాయి, పేరుకు కార్పొరేషన్ ను వాడుకుంటూ దళిత సమాజన్ని మభ్యపెట్టి ఓట్లు దండుకోవటం తప్పా ఈ ప్రభుత్వాలు చేసింది ఏమి లేదు, వందల ఎకరాలు ఉన్న వాడికి కొన్ని లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం ఇవ్వటానికి వెనుకడని ఈ దుర్మార్గ ప్రభుత్వాలు కటిక పేదవాడు తనను తాను పోసించుకోవటానికి ఇచ్చే ఒక్క లక్ష రూపాయల కోసం ఐదు సంవత్సరాలనుండి ఎదురుచూడటం అనేది ఈ ప్రభుత్వలు దళిత సమాజం పై చూపిస్తున్న వివక్ష కు నిదర్శనం గా నిలుస్తున్నాయి. 2021 నుండి ఎన్నోసార్లు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు, మరియు ప్రగతి భవన్ లో ప్రజాదర్బార్ నందు వినతిపత్రాలు ఇచ్చిన ఉపయోగం లేదు.



రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో వున్న సబ్సిడీ విడుదల చేసి అర్హులకి న్యాయం చేయాలి అని రాయిరాల సుమన్ గారు మునగాల మండల కేంద్రం లోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే న్యాయ పోరాటానికి దిగుతాం అని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తూన్న, ఒక్క సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 650 మంది అర్హులు సబ్సిడీ లోన్ కోసం ఎదురుచూతున్నారు, ఈ నాయ్య పోరాటం లో పాల్గొనాలని, మీ వంతు సహాయం అందించాలి అని అర్హులను వేడుకుంటున్నాను. అనంతరం మునగాల మండల రెవెన్యూ అధికారి వలిగొండ ఆంజనేయులుకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమం లో లబ్ధిదారులు నూకమల్ల నాగమణి, కొమ్ము లావణ్య పాల్గొన్నారు.

# బిఆరెస్ శ్రేణులు మాజీ మంత్రి కేటీఆర్ కు ఘన స్వాగతం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 (ప్రజాజ్యోతి)**
మాజీ మంత్రి బిఆరెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజా సమస్యలతో పాటు బిఆరెస్ క్యాడర్లో జోష్ నింపే లక్ష్యంతో జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా గురువారం రోజున సూర్యాపేటలో జరిగే కార్యక్రమం కోసం హైదరాబాదు నుండి సూర్యాపేటకు రోడ్డు మార్గంలో ప్రయాణించే కొత్తగూడెం మార్గ్ వద్ద మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి బిఆరెస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆరెస్ నాయకులు కేటీఆర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ నాయకులను కార్యకర్తలకు కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించి జోష్ నింపారు. పలువురు కేటీఆర్ ను సన్మానించి పుష్పగుచ్చలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ బిఆరెస్ నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దుష్ప్రచారం మానండి... అభివృద్ధికి మంచి సలహాలు ఇవ్వండి

**ప్రతిపక్ష పార్టీలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ చురకలు**

**విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్స్ తో ప్రత్యేక సమావేశం**

**మిర్యాలగూడ, మార్చి 20,(ప్రజాజ్యోతి):**
ప్రజాపాలనతో మిర్యాలగూడ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తనపై దుష్ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్ష పార్టీ నాయకులు, వక్ర భాష్యా లు మాని, అభివృద్ధి కోసం మంచి సలహాలు అందిం చాలన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సి ఇ, ఎస్ ఇ,డి ఇ లు,మిల్లర్స్ తో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో, ముఖ్యంగా పట్టణంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా, రైస్ మిల్లులు, పరిశ్రమలకు, గృహ వినియోగదారులకు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించగా స్పందించిన ప్రభుత్వం సమస్య పరిష్కరించేందుకు ఉన్నతాధికారులు తరలివచ్చారన్నారు. ప్రజల సంక్షేమం కోసం తాను అసెంబ్లీలో మాట్లాడిన మాటలను వక్రీకరిస్తూ ప్రతిపక్ష నాయకులు మిర్యాలగూడలో విద్యుత్ కోతలు ఉన్నాయని ఎమ్మెల్యే ఒప్పుకున్నాడు అంటూ దుష్ప్రచారం చేయడం వారి అవివేకానికి, విజ్ఞతకు నిదర్శనం అన్నారు. తమ ప్రభుత్వం నిరంతరాయం గా 24 గంటల కరెంటు అందిస్తూ



ఉందని అన్నా రు. నియోజకవర్గంలో విద్యుత్ కోతలు ఉన్నట్లు ఏ ఒక్కరు చెప్పిన దాఖలాలు కానీ, రోడ్డెక్కి నిరసన చేసినట్లు కానీ లేదన్నారు. అనంతరం ప్రత్యేక ఫీడర్ల ఏర్పాటు పై అధికారులు రైస్ మిల్లర్స్ తో సమీక్ష నిర్వహించి, త్వరలోనే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం ...కేసు నమోదు

**నిడమనూరు, మార్చి 20(ప్రజాజ్యోతి):**



యువతి అదృశ్యమైన సంఘటన తుమ్మడం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఈ విషయం పై నిడమనూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైయ్యింది. ఈ సంఘటన నిడమనూరు మండలం తుమ్మడం గ్రామ పంచాయతీలో చోటుచేసుకుంది. నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మడం గ్రామానికి చెందిన కొప్పుల మంజు హైదరాబాద్ లోని విజ్ఞాన్ కాలేజిలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతుంది. నెల రోజుల కిందట తన ఇంటికి వచ్చి ఇంటి వద్దనే ఉంటుంది. బుధవారం మంజు తల్లి లక్ష్మమ్మ మధ్యాహ్నం సమయంలో నిద్రపోయింది. ఆ తరువాత లక్ష్మమ్మ నిద్రలేచి చూసేసరికి మంజు కనబడలేదు. వెంటనే చుట్టు పక్కల ఇళ్లు, బందువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకి లభించలేదు. మంజు 5 ఫీట్ల ఎత్తు, ఏరుపు రంగు పంజాబ్ డ్రెస్సు ధరించిందన్నారు. మంజు తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**మునగాల మార్చి 20 (ప్రజాజ్యోతి)**
చార్లేట్ చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అద్యక్షులు జాటోతు డేవిడ్ రాజు గారి ఆధ్వర్యంలో స్థానిక మునగాల మండలం సబ్ - ఇన్స్పెక్టర్ శ్రీ ప్రవీణ్ కుమార్ గారి చేతులు మీదుగా మండలం లోని ట్రినిటీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాంట్లు, పేన్నులు ,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.స్సై. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని,పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. ఏ.ఎ.స్సై శ్రీనివాస్ రేడ్డీ మాట్లాడుతూ 100 మరియు 1930 నెంబర్లను గుర్తుపెట్టుకొని అవసరమున్న పెంపుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చార్లేట్ చారిటబుల్ పౌడేషన్ అద్యక్షులు డేవిడ్ రాజు మాట్లాడుతూ సెల్ పోన్ కంటే పుస్తకము భవిషత్ ను తీర్చి దిద్దుకుంది తెలిపారు. జాతీయ మానవ హక్కుల సమైఖ్య మీడియా ప్రతినిధి దుర్గం ప్రభాకర్ గారు పదవ తరగతి విద్యార్ధులను ఆశీర్వదించారు.చారిటబుల్ జనరల్ సెక్రటరీ జాటోతు శేఖర్ విద్యార్ధులను అభినందించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల అధినేత శ్రీమతి జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు ఉపాద్యాయ బృందం తదితరులు పాల్గోన్నారు.

# గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**మునగాల మార్చి 20 (ప్రజా జ్యోతి):**




మునగాల మండలం మాధవరం గ్రామం పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా మునగాల మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాధవరం గ్రామ ఇన్చార్జి కార్యదర్శి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## కొప్పుల జైపాల్ రెడ్డి



**మునగాల మార్చి 20 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేయుటకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల %ు% పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలియచేసిన మునగాల మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి గురువారం మునగాల, మండల కేంద్రంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ,ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ సబ్ కమిటీలకు చైర్మన్గా వ్యవహరించి ఈ రెండిటిని చట్టాలలో అమలయ్యే విధంగా ప్రత్యేక కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల %ు% పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.. ఈ రెండు బిల్లులను చట్టసభలో ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి కి స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మార్కెట్ డైరెక్టర్, కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు మట్టయ్య%ు%సామేలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, పనస విజయ్, కొమ్ము ఈదా రావు, బీతం రామిరెడ్డి, చింతకాయల నాగరాజు, మండవ శ్రీను, పసుపులేటి గోపి, షేక్ నాగుల్ పాషా, కోటేశ్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అంగన్వాడి గది మరమ్మత్తుకు జెల్ల పరమేశు గౌడ్ 5వేల ఆర్థిక సహాయం

**రాజాపేట, మార్చి 20 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండలం బేగంపేట గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ – 2 లో తరగతి గది పెచ్చులూడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడంతో స్థానిక సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ గురువారం తరగతిగది మరమ్మత్తుల కోసం 5000 రూపాయల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్లా పరమేష్ యువసేన సభ్యులు కొత్తపల్లి ప్రసాద్, పేట నగేష్, పల్ల పవన్, చిన్నం బాలస్వామి,తులసి, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కృతజ్ఞతలు చెప్పారు.



# మాదిగల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ : చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్

## ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ : బూత్కూరి వెంకటరెడ్డి



**నడిగూడెం, మార్చి 20, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి లు అన్నారు. గురువారం నడిగూడెం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల చిత్రపటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 ఏళ్ల సుదీర్ఘ ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాన్ని గుర్తించి, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రప్పించిన రోజునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల్లో కంటే ఎస్సీల వర్గీకరణ చేపడతామని మాదిగలకు ఇచ్చిన మాట ప్రకారం అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా బిల్లు ఆమోదింప చేయటం ఇచ్చిన మాట కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాదిగల పక్షపాతిగా నిరూపించుకుందాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా బీసీల కులగణన చేసి, బీసీల జనాభా మేరకు 42% రిజర్వేషన్లు పెంపుదలకు అసెంబ్లీలో బిల్లు ఆమోదింప హర్షించదగ్గ పరిణామం అని అన్నారు. ఎస్సీల వర్గీకరణ, బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లులో అసెంబ్లీలో ఆమోదింపజేసి కాంగ్రెస్ పార్టీ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీలు,మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు.రెండు బిల్లులను ఆమోదింప చేయటం పట్ల రాష్ట్ర మంత్రి మండలికి, ఉత్తమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ , దేవబత్తిని రమేష్ ప్రసాద్, దున్నా శ్రీనివాస్,బడేటి వెంకటేశ్వర్లు, బాణాల నాగరాజు, గడ్డం మల్లేష్ యాదవ్, గుర్రం నీలిమా గాంధీ,రామిని విజయవర్ధన్ రెడ్డి,గోసుల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్, నాయకులు పాతకోట్ల నాగేశ్వరరావు, సోమ గాని రవి, గోపాల దాసు గోవిందు, కటికల పుల్లయ్య, వేల్పుల సోమయ్య, నాగిరెడ్డి వీరారెడ్డి, లంజపల్లి సైదులు,నూకపంగు వెంకటేశ్వర్లు, పల్లపు శ్రీనివాస్, గుండు విజయ రామారావు, నలమాధ వీరబాబు,వల్లెపు శ్రీనివాస్, దున్నా రాజు, రెడ్డి సైదులు, మండవ నర్సయ్య, కంభంపాటి శ్రీనివాస్, గుంజా మురళి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేపల్లి వెంకటయ్య మృతి తాడువాయి గ్రామానికి తీరని లోటు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య



**మునగాల మార్చి 20 (ప్రజా జ్యోతి):** తాడువాయి గ్రామంలో జిల్లేపల్లి వెంకటయ్య దశదినకర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య గారు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లె పల్లి వెంకటయ్య మరణం తాడువాయి గ్రామానికి తీరని లోటుని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అన్ని విధాల ఆదుకుంటామని వారి కుటుంబానికి భరోస ఇవ్వటం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జిల్లెపల్లి శ్రీనివాస్ సోమ పంగు గోపి మాజీ వార్డ్ మెంబర్ జిల్లెపల్లి బాలకృష్ణ కొండమీది గురవయ్య సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు దానియేలు కోట నాగరాజ్ కొండమీది సాంబయ్య శ్రీనివాస్ కుటుంబ సభ్యులు జిల్లపల్లి పవన్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వర్ధాపురం అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా నందిపాటి సోమయ్య ఎన్నిక

**మఠంపల్లి మార్చి 20 (ప్రజాజ్యోతి)**



మఠంపల్లి మండలం వర్ధాపురం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో భాగంగా బుధవారం రాత్రి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో భాగంగా వర్ధాపురం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ అధ్యక్షులు గా నందిపాటి సోమయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అమరారపు కిషోర్,ఎం.మధు,ప్రధాన కార్యదర్శిగా రెడపంగు కోటేష్, కార్యదర్శి ఆర్.సురేష్, సంయుక్త కార్యదర్శి ఎన్.సునీల్,కోశాధికారి అమరారపు పౌలు,సహాయ కోశాధికారులుగా పల్లె.యశ్వంత్,ఆర్. మధు,సహాయ కార్యదర్శి లుగా అమరారపు రాజేష్,అమరారపు గోపి,ఎం.సందీప్,అమరారపు కాశయ్య,పల్లె సునీల్,ఆర్.విష్ణు,బి.రవి, యన్.మార్క్,యన్.సతీష్, ఏ.పున్నయ్య,పి.దాసు, యన్.గోపి, లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి 50కిలోల బియ్యం సహాయం

**రాజాపేట, మార్చి 20 (ప్రజా జ్యోతి)** రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన శాగ రాములు ఇటీవల మరణించగా ఈ విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచి వంచ వీరారెడ్డి గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు.



# స్వాతంత్ర ఉద్యమంలో సేవాదళ్ పాత్ర ఎనలేనిది



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):**స్వాతంత్ర్య ఉద్యమంలో సేవా దళ్ పాత్ర ఎనలేనిది అని సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఆలేటి మాణిక్యం,మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతజయంతి ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సేవాదళ్ కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.స్వతంత్ర పోరాటంలో సేవాదళ్ ముఖ్య పాత్ర పోషించిందని ఆయన అన్నారు.స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ పాలకుల నియంత్రత్వ,దమనకాండలకు వ్యతిరేకంగా సేవాదళ్ పోరాటం చేసిందని,హిందుస్థాన్ సేవాదళ్ కు మొదటి అధ్యక్షులు గా పండింట్ జవహర్‌లాల్ నెహ్రూ పనిచేశారని,1923 లో సేవాదళ్ ను స్థాపించారని,సేవాదళ్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జాతిపిత మహాత్మా గాంధీ పిలుపు మేరకు సత్యాగ్రహం,విదేశీ వస్తు బహిష్కరణ,సహాయనిరాకరణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిందని అన్నారు.సేవాదళ్ ఆనాడు ఇండియన్ ఆర్మీగా పనిచెసిందని అన్నారు. సేవాదళ్ అన్ని మతాలు,ధర్మాలు కలిసిమెలిసి జీవించాలని సేవాదళ్ నిరంతరం దేశ సమైక్యత కోసం పనిచేస్తుందని అన్నారు.సూర్యాపేట జిల్లాలో మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆశీస్సులతో సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కి తనవంతు పాత్ర పోషిస్తుందని అన్నారు.పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో ఏనాడు ఇంత ప్రజారంజకమైన బడ్జెట్ ను ప్రవేశ పెట్టలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఎదలు,రైతులు,దళితులు,గిరుజనుల సంక్షేమం కోసం పెద్దసంఖ్యలో నిధులు కేటాయించారని,వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని అన్నారు.అసెంబ్లీ లో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దళిత స్పీకర్ పట్ల అసభ్య పదజాలంతో దూషణ చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించాలని అన్నారు.సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ రక్షణ కవచంగా వుండాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పై బిఆర్ ఎస్,బిజెపి చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు సేవాదళ్ నాయకులు తిప్పికొట్టాలని అన్నారు.సేవాదళ్ నాయకులకు తమ సహకారం ఎల్లప్పుడూ వుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పిసిసి అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞాన సుందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి,మకట్ లాల్,మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేములకొండ పద్మ,ప్రధాన కార్యదర్శి దివ్య,సేవాదళ్ నాయకులు ప్రమీలాదేవి,వెంకట్ రెడ్డి,జ్యోతి,కిరణ్మయి,ప్రసన్న,రేణుక,సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.

# కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి

**కెసిఆర్ కుటుంబంలో ఆధిపత్య పోరు నడుస్తుంది**

**జగదీష్ రెడ్డి దళిత స్పీకర్ ను చులకన చేసి మాట్లాడారు**

**పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు**

**అంజద్ ఆలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):**కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తగిన గుణపాఠం నేర్పిస్తారని పిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ లో బిఆర్ ఎస్ పార్టీ బలహీన పడిందని,అందుకే కెటిఆర్ జిల్లాల పర్యటన చేస్తున్నారని అన్నారు.కెటిఆర్ సూర్యాపేట పర్యటనలో బిఆర్ ఎస్ గురించి మాట్లాడకుండా సిఎం రేవంత్ రెడ్డి ని,జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని దూషిస్తూ మాట్లాడడం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు.సన్యాసులు,దద్దమ్మలు అనే భాష కెసిఆర్ నుండే వచ్చిందని అన్నారు.పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో జరిగిన అవినీతి,లంచగొండితనం,భూ కబ్జాలకు విసిగిపోయి ప్రజలు బిఆర్ ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ కి పట్టం కట్టారని కాని ప్రజా తీర్పు ను బిఆర్ ఎస్ నాయకులు పట్టించుకోకుండా ఇంకా అధికారంలో వున్నట్లుగా అహంకారంతో ప్రవర్తిస్తున్నారని అన్నారు.కెసిఆర్ కుటుంబ సభ్యుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తుందని, కెటిఆర్,కవిత,హరీష్ రావులు ఎవరికి వారు తానే కాబోయే సిఎం అని ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ని విమర్శించే స్థాయి కెటిఆర్ కు లేదని,ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపిగా రెండు సార్లు,ఎమ్మెల్యేగా ఆరు సార్లు పనిచేశారని అన్నారు.మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గం ఇంఛార్జ్ దామోదర్ రెడ్డి హయాంలో ఎస్ ఆర్ ఎస్పి కాలువలు తవ్వారని,గ్రావిటీ ద్వారా గోదావరి జలాలు సూర్యాపేట జిల్లా కు వస్తున్నాయని తెలిపారు.ప్రస్తుతం వారబంది పద్ధతిలో రైతులకు నీళ్లు ఇస్తున్నామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం చేస్తే ఏడాదికే మేడిగడ్డ వద్ద పిల్లర్లు కుంగిపోయి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసన సభాపతి అయిన దళిత స్పీకర్ ను చులకన చేసి ఏకవచనం తో సంభోదించడం జగదీష్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని అన్నారు.కెటిఆర్ మర్యాదగా మ మాట్లాడడం నేర్చుకోవాలని మరొక సారి హితవు పలికారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,పార్టీ నాయకులు అబ్దుల్ రహీం,ఆయుభ్ ఖాన్,రెబల్ శ్రీను,నాగుల వాసు,తంగెళ్ల కరుణాకర్ రెడ్డి,సిరివెళ్ల శభరినాధ్,రావుల రాంబాబు,రుద్రంగి రవి,సంజయ్,పిడమర్తి శంకర్,ఆలేటి మాణిక్యం,శకుంతలా రెడ్డి పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




**నల్గొండ మార్చి 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి నిర్లక్ష్యం, అలాగే రోడ్లపై సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల విలువైన ప్రాణాలు పోతున్నట్లు చెప్పారు. రహదారులపై ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించిన పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా ప్రదేశాల లో ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉద్యోగ ధర్మం తో పాటు, సామాజిక బాధ్యతగా రోడ్డు ప్రమాదల నివారణకు కృషి చేయాలన్నారు. పంచాయతీ రోడ్ల పై మరమ్మతుల ను గ్రామ పంచాయతీల ద్వారా చేయిస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి రహదారుల పై ప్రమాదాలు జరగకుండా ప్రస్తుతం చేస్తున్న పనులు కొనసాగించాలన్నారు. పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు ఫలితంగా జిల్లాలో బ్లాక్ స్పాట్ లు 60 నుండి 40 కి తగ్గాయన్నారు.ఇందుకు పోలీస్ అధికారులను ఆమె అభినందించారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ మిషన్ ఆధార్ పేరున రహదారుల దగ్గరలో ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ అవగాహన సమావేశాలకు సంబంధిత శాఖలందరూ హాజరుకావాలని కోరారు. జిల్లాలో అధికారులందరు టీమ్ వర్క్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. మర్రిగూడ బై పాస్ ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు పనుల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నదని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లు, పోలీసు అధికారులు, ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేసిన పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల సంస్థ అధికారులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు ప్రశంస పత్రాలను అందజేశారు.

## ఈ నెల 25న తై బజార్ వేలం పాట

**నాంపల్లి, మార్చి,20(ప్రజా జ్యోతి):**
మండల కేంద్రంలో తై బజార్ మరియు గ్రామపంచాయతీ దుకాణాల నిర్వహణకు (2025-2026 సం.నకు)ఈ నెల 25 మంగళవారం ఉదయం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు నాంపల్లి మండల ప్రత్యేకాధికారి శ్రీమతి ఎస్ ఝాన్సీ పేర్కొన్నారు.ఇట్టి వేలంలో పాల్గొనెవారు ఈ నెల 24 లోగా రూ.5 వేలు చెల్లించి గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించి రిసీట్ తీసుకోవాలని కోరారు. అత్యధిక ధర పాడిన వారికి టెండర్ అందిస్తారని పేర్కొన్నారు.

## ‘డబుల్ బెడ్’ ఇళ్లు (మొదటిపేజీ తరువాయి)

ఫలితంగా ఆ మూడంతస్తుల డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయం కాస్తా నేడు పశువుల పాకగా రూపాంతరం చెందింది. దీంతో ప్రతిపాదిత పనులను సకాలంలో పూర్తిచేసి, అప్పగిస్తే పేద కుటుంబాలకు నీడనివ్వాల్సిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు ప్రభుత్వ నిర్లక్ష్యంతో పశువులకు ఆవాసాలుగా మారాయని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిరుపయోగంగా ఉండటానికి ప్రభుత్వం, అధికారులు చూపుతున్న అలసత్వమే కారణమని పలువురు అంటున్నారు.

# పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**పరీక్ష కేంద్రాలలో సీ సీ. కెమెరాలు ఏర్పాటు**

**12 కేంద్రాలలో పరీక్షకు హాజరుకానున్న 2737 మంది విద్యార్థులు**

**- ఎంఈఓ లవూరి బాలు నాయక్**



**మిర్యాలగూడ,మార్చి 20, ( ప్రజాజ్యోతి ):**మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 శుక్రవారం నుంచి మొదలయ్యే పదవ తరగతి పరీక్షలకు కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి లావురి బాలు నాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపా రు.టెన్త్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పవిద్యార్థులకుమెరుగైన సౌకర్యాలనుకల్పించడం జరిగిందన్నారుమిర్యాలగూడపట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2737 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. బాలురు 1417 బాలికలు 1320 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 227 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బాకల్ వాడి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్.పి.ఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకుహాజరు కానున్నారని బాలు నాయక్ తెలి పారు. 12 కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 150 మంది ఇన్విజిలేటర్లను నియా మకం చేయడం జరిగింద న్నారు ప్రతి కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ పోలీస్ శాఖ సిబ్బంది సేవలు వినియో గించుకుంటున్నామని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి వసతి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరు కావచ్చు అని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేధం అన్నారు.

# కేటీఆర్ కు ఘన స్వాగతం పలికేందుకు బయల్దేరిన గులాబీ శ్రేణులు

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ సక్సెస్‌కు సన్నాహక సమావేశం**

**ఉద్యమాలకైనా..అభివృద్ధికైనా పేటకు ప్రత్యేక స్థానం**



**పెన్ పహాడ్, మార్చి 20( ప్రజా జ్యోతి):**మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి గులాబీ శ్రేణులు భారీగా బైక్ ర్యాలీ ద్వారా సూర్యాపేట జిల్లా కేంద్రం లో కేటీఆర్ కి ఘన స్వాగతం పలికేందుకు బయలుదేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నెమ్మది బిక్షం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ మాట్లాడుతూ ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలోకి అడుగిడుతున్న నేపథ్యంలో వరంగల్‌లో తలపెట్టిన రజతోత్సవ సభ విజయవంతానికి నిర్వహించనున్న సన్నాహక సమావేశాల ప్రారంభానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సూర్యాపేటనే ఎంచుకోవడం విశేషం. ఈ మేరకు ఆయన గురువారం సూర్యాపేటకు రానున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయిలో ముఖ్య కార్యకర్తలతో సమావేశమై దిశానిర్దేశం చేయనున్నారని వారు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మురుగు కాలువల సమస్య పరిష్కరించాలి:జిట్ట నగేష్



**చిట్యాల మార్చి 20(ప్రజా జ్యోతి)**

వనిపాకల దళిత కాలనీలలో మురికి కాలువల సమస్యలు పరిష్కరించి,ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వనిపాకల గ్రామ పంచాయతీ ముందు గురువారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి,యం.పి.ఓ, సత్య నారాయణ ,గ్రామ కార్యదర్శి రాజు లకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ దళిత కాలనీలో మురికి నీరు వెళ్లనీయకుండా అడ్డుగా మట్టి కట్టలు వేయటం వల్ల ఈగలు, దోమలు పెరగటమే కాకుండా ప్రజలు అంటురోగాల పాలు అవుతున్నా , పట్టించుకొనే నాథుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే డ్రైనేజీ , పారుశు ద్యం, త్రాగునీరు సమస్యలు పరిష్కార%శీ% చేయకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు ఉధృతంగా చేయనున్నట్లు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి గునగంటి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ మేడి నర్సింహా, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల లక్ష్మయ్య,జనిగ మల్లయ్య, మేడి నర్సింహా,మారయ్య, రాంబాబు, గునగంటి యాదయ్య, ఉప్పునూతల సత్తయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడే పది పరీక్షలు ప్రారంభం

**- పోచంపల్లిలో 3పరీక్ష కేంద్రాలు**

**- పరీక్షలకు 562 మంది విద్యార్థులు**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 20 ( ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 21 శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కనున్నాయి. ఈ సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో 3 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాట్లు చేశారు. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 220 జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 155 అలగే కృష్ణవేణి పాఠశాలలో 187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయి. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి వసతి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగింది. ఆన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ లతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరు కావచ్చు అని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేధం అన్నారు. విద్యార్థులు సమయపాలనకు పరీక్ష కేంద్రాలకు చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

# ఎస్సీ, బీసీ వర్గీకరణ బిల్లు అమోదంతో ' 'సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం"

**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన**

**- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్**

**పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 20(ప్రజాజ్యోతి):**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగుతోందని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ వర్గీకరణ, బీసీ వర్గీకరణ బిల్లుకు అమోదం తెలపడంతో భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో కాంగ్రెస్ మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు సముచిత స్థానం దక్కిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ డిసిసి ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి సామ మధుసూదన్ రెడ్డి గునిగంటి రమేష్ గౌడ్ కాసుల అంజయ్య గునిగంటి వెంకటేష్ చిన్నలచి లింగస్వామి కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం-కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం



**కోదాడ టౌన్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లు, ఎస్సీ వర్గీకరణ చేస్తూ అసెంబ్లీలో ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోదాడ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గురువారం కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఫ్లెక్సీలకు బీసీ నాయకులు, దళిత సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని తెలిపారు. గత 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మాదిగల కలను నెరవేర్చమన్నారు. బీసీలకు గతంలో ఎన్నడూ లేని విధంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారాంరెడ్డి, అమర్నాయిని వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి,ఇర్ల నరసింహారెడ్డి, మండలపు శేషు,ముండ్రా శివరామకృష్ణ, పులి సులోచన రావు ,పులి రాజారావు, తుమాటి నాగిరెడ్డి ,కుక్కడపు నాగరాజు సైదులు, మొహమ్మద్ రఫీ, బండి చిన్నకోటయ్య కొండా పూర్ణ చంద్రావు, వెంకటేశ్వర్లు, అల్స కాని శరభయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండల సమైక్య సమావేశం, హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కార్యక్రమం

## -సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపి రమేష్



**ఆలేరు, మార్చి 20(ప్రజాజ్యోతి):** ఆలేరు మండలంలో సమైక్య సమావేశం మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ పై వివో ఓబి, వివోఏలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి రమేష్, సిఐ కొండల్ రావు, ఎస్సై రజ్వికర్ హొజైర్ మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చట్టాలపై అవగాహన ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్, లైంగిక వేధింపులు, సైబర్ నేరాలపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని, కాని అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీయం మీనా, సీసీ సరస్వతి, ఎంఎస్ ఇసి సభ్యులు బాలమణి, రాజమని, వివిధ గ్రామాల ఇసి సభ్యులు, వివోఏలు సునిత, రజత, శ్రీలత, సఫియ, ఎంఎస్ సిబ్బంది భాగ్య, రజిత తదితరులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు %డ% మండల సమైక్య సభ్యుల సూచనలు మహిళలకు భద్రతా పరమైన అవగాహన పెంపొందించడానికి ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.

# కవిని సన్మానించిన జాగృతి కళాశాల యాజమాన్యం

**భువనగిరి,మార్చ్ 20(ప్రజాజ్యోతి):**జాగృతి డిగ్రీ పీజీ కళాశాలలో తెలుగు విద్యార్థుల కోసం ప్రత్యేక,తెలుగు బోధించడానికి కళాశాలకు విచ్చేసినటువంటి విశ్రాంత,అధ్యాపకులు కవి నరసింహ శతకర్త తూర్పు మల్లారెడ్డి,ప్రత్యేకంగా తెలుగును బోధిస్తూ తెలుగు భాష విశిష్టతను విద్యార్థులకు అవగాహన,కల్పిస్తూ భవిష్యత్తులో,ప్రతి విద్యార్థి తెలుగు భాష గొప్పతనము ప్రపంచానికి చాటి చెప్పాలని కోరడం జరిగింది.అలాగే తను రాసిన,శతక పుస్తకాలను విద్యార్థులకు అందించడం జరిగింది ఈ ప్రత్యేక కార్య క్రమంలో భాగంగా జాగృతి, కళాశాల విద్య సంస్థ ల చైర్మన్ బొజ్జ సూర్య నారాయణ రెడ్డి కళాశాల కరస్పాండెంట్ సింగన పోయిన మల్లేశం,వైస్ ప్రిన్సిపల్,మణిపాల్ రెడ్డి అకాడమిక్ కోఆర్డినేటర్ నవీన్ తెలుగు అధ్యాపకు,నవీన్ ఇతర అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఛలో జనగామ పోస్టర్ ఆవిష్కరణ

## పోస్టులను ఆవిష్కరిస్తున్న నాయకులు



**ఆలేరు, మార్చి 20(ప్రజా జ్యోతి):** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలనే డిమాండ్‌తో మార్చి 21న జనగామ చౌరస్తాలో గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న "ఛలో జనగామ ఒక్క రోజు దీక్ష" పోస్టర్‌ను ఆలేరు పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలనే డిమాండ్‌ను మరోసారి ఉద్ఘాటిస్తూ, దీనిపై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సదానంద గౌడ్, దూసరి అంజయ్య గౌడ్, బిమగాని నర్సింహులు గౌడ్, దంతూరి వెంకటేష్ గౌడ్, దూసరి మురళీ గౌడ్, కోళ్ల నరేష్ గౌడ్, దూడల సాగర్, నల్లమాస కృష్ణ గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, చీకట్ల నర్సయ్య గౌడ్, చెక్కిళ్ళ క్రాంతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నిడమనూరు, మార్చి 20(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ వర్గీకరణ, బీసీవర్గీకరణ బిల్లుకు అమోదం తెలపడంతో నిడమనూరు మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో, త్రిపురారం మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్ లో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోండా శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అల్లంపల్లి.. మైసయ్య, చర్ల శ్రీను, మెరుగు శ్రీను, శంకర్, రాజు, కోట్ల, సైదులు, త్రిపురారం మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ,తదితరులు ,పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లకు మోక్షం ఎప్పుడు

## ఆసరా సాయాన్ని విస్మరించిన గత ప్రభుత్వం

## కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో కొత్త పెన్షన్ లపై ఆశ



**గుండాల, మార్చి 20(ప్రజా జ్యోతి):**వ్యాంగులకు ఇచ్చే పెన్షన్లను 2021 అక్టోబర్లో దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చినందుకు ప్రభుత్వం ఆ తర్వాత నుంచి సైడ్ మూసివేసింది అప్పటినుంచి ఇప్పటివరకు సైట్ ఓపెన్ చేయకపోవడంతో లబ్ధిదారులు స్వయంగా మండల కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రభుత్వం వృద్ధాప్య వితంతు దివ్యాంగులు చేనేత గీత బీడీ కార్మికులు ఒంటరి మహిళ లు తరచర పెన్షన్లను లబ్ధిదారులకు అందజేస్తుంది.

**గుండాల మండలంలో ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్ వివరాలు:**

వృద్ధాప్య - 1863
వితంతు- 1642
దివ్యాంగులు- 566
గీతా కార్మికులు- 335
చేనేత - 82
ఒంటరి మహిళ- 102
బీడీ కార్మికులు - 01

**కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణాలు:**సుమారుగా గత నాలుగు సంవత్సరాల నుండి కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ ఆగిపోవడంతో అర్హత కలిగిన లబ్ధిదారులు మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ వెబ్సైట్ ఎప్పుడు ఓపెన్ అవుతుందని ఎదురుచూస్తున్నారు. మండల వ్యాప్తంగా వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దివ్యాంగుల ఆదుకోవడానికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన వారందరికీ వెంటనే వెబ్ సైట్ ఓపెన్ అయ్యేలా చర్యలు చేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల రామచంద్రు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయండి

### తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ ను సవరించాలి

### యంసిపిఐ (యు) రాష్ట్ర క్లాసుల్లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(ప్రజాజ్యోతి):** తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ను సవరించాలని సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గోదగో నీ రవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రం లోని పద్మశాలి భవన్ లో జరుగుతున్న యంసిపిఐ(యు) రాష్ట్ర స్థాయి క్లాసులు కామ్రేడ్ యస్ కే నజీర్ అధ్యక్షతన రెండో రోజు ఘనంగా ముగి సాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19 న అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అనేక అసమానతలు ఉన్నాయి అని తెలిపారు.ప్రధానంగా జనాభా లో 56 శాతం ఉన్న బిసి లకు కేవలం 11 వేల కోట్ల రూపాయలు కెటాయించటం ఏ మేరకు శాస్త్రీయం అని దీన్ని సవరించాలన్నారు.ఆరు గ్యారంటీ ల అమలు కు నిధులు అవసరం అయితే కార్పోరేట్ శక్తులపై ట్యాక్సీ లు విధించాలని డిమాండ్ చేశారు.మే 12, 2025 నుండి మే 12 ,2026 వరకు సూర్యాపేట జిల్లా ఏపూరు ముద్దు బిడ్డ యంసిపిఐయు వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు.మే 12 న వరంగల్ జిల్లా లో కామ్రేడ్ ఓంకార్ స్మారక స్థూపం ఉన్న




మచ్చా పూర్ వద్ద పెద్ద ఎత్తున శతజయంతి ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లుఈసభకు అన్ని వామపక్ష,సామాజిక,ప్రజాస్వామిక శక్తులను,పార్టీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి,వరికుప్పల వెంకన్న,వస్కుల మట్టయ్య,గోనె కుమారస్వామి,ఎన్ రెడ్డి,హంసా రెడ్డి,మంద రవి,రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ,జిల్లా నాయకులు ఏపూరి సోమన్న,నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్, డి ఈ ఓ ఆదేశానుసారం పరీక్ష కిట్ల పంపిణీ.

### -ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి.-మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వీరబాబు.

**మఠంపల్లి: 20 మార్చి ప్రజా జ్యోతి:** మఠంపల్లి మండలంలోని మోడల్ స్కూల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరబాబు సూచించారు.జిల్లా కలెక్టర్, డీఈవో చొరవతో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్, పెన్సిల్, స్కేల్ తో కూడిన పరీక్ష కిట్లను ప్రిన్సిపల్ వీరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షలు రాస్తున్నామని ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరీక్షలు




రాసి ఉత్తమమైన ఫలితాలను పొందాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరేలా విద్యార్థులకు పలు రకాల మార్గదర్శకం చేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రానూ నాయక్ స్ఫూర్తితో గిరిజన హామీల అమలుకై పోరాడుదాం.

**మఠంపల్లి** మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో లో గురువారం టాను నాయక్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాలోతు బాలు నాయక్,భూక్య పాండు నాయక్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహొన్నతంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో విరోచితంగా పోరాడిన




యోధుడు కామ్రేడ్ తానునాయక్ అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం చేవెళ్ల డిక్లరేషన్ మేనిఫెస్టో పేరుతో గిరిజనులకు ఇచ్చిన 15 హామీల అమలుకై తాను నాయక్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.సమ్మక్క సారక్క పేరుతో ప్రతి గిరిజన గూడెం,తండాల గ్రామపంచాయతీలకు 25 లక్షల రూపాయలు ప్రత్యేక నిధులు ఇస్తామని,అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షల ఉచిత రుణం, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 5 ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామన్న హామీలు ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు.ట్రై కార్ సంస్థ ద్వారా రాష్ట్రంలో 30 వేల మంది గిరిజన యువకులకు 219 కోట్ల రూపాయల రుణాలను చెల్లించకుండా రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించకుండా మోసం చేశాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అటవీ,పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనుల భూములను అంబానీ ఆదానీ లాంటి కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను సైతం కాలరాస్తూ అటవీ సంరక్షణ నియమాలు 2023పేరుతో చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం ప్రారంభం



**చిలుకూరు మార్చి 20 (ప్రజా జ్యోతి):** ఈరోజు నారాయణపురం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కోదాడ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఉచిత మెగా పశువైద్యశిబిరాన్ని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ స్థానిక డైరెక్టర్ తమ్మనబోయిన వీరబాబుతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో గ్రామములోని సుమారు 300 పశువులకు అనేక రకాల మందులను వ్యాక్సిన్ లను అందించటంతో పాటు వివిధ రకాల పరీక్షలను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, మరియు డైరెక్టర్ పోలంపల్లి వెంకటేశ్వర్లు, కొనుకుంట్ల శ్రీనివాసరావు, చిలుకూరు మండల పశు వైద్యాధికారి డాక్టర్ వీరారెడ్డి ,మార్కెట్ కమిటీ సెక్రటరీ రాహుల్ , స్థానిక నాయకులు పదిరై వీరబాబు, కొండ ప్రభాకర్, మండవ వెంకటేశ్వర్లు, తమనబోయిన శంకర్, తమ్మనబోయిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిమందిరంలో అన్నదానం, విశేష పూజలు



**కోదాడ టౌన్, మార్చి 20 (ప్రజా జ్యోతి):** కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. అనంతగిరి మండలం వాయిల సింగారంకు చెందిన మానుకొండ నాగేశ్వరరావు, అంజలి, పాటి అజయ్, సంపూర్ణల దాతృత్వంతో భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయిశర్మ, శరభయ్య, రంగారావు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నుసన్మానించిన మండల సిపిఐ నాయకులు



**దామరచర్ల,మార్చి 20, ( ప్రజాజ్యోతి ):** భారత కమ్యూనిస్టు పార్టీ పేదల రైతుల కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం హర్షనీయమన్నారు సిపిఐ మండల కార్యదర్శి ధీరావత్ లింగా నాయక్. గురువారం నల్లగొండ సిపిఐ పార్టీ కార్యాలయం మగ్దూన్ భవన్ లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ను కలిసి ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెద్దల సభలో సభ్యుడైన సత్యం బడుగు బలహీన వర్గాల సమస్యల మీద చట్టసభల్లో ఆయన వాణి వినిపించాలని కోరారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తా రని ఆశిస్తున్నామన్నారు. సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి ని ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ సహాయ కారదర్శులు పోలేపల్లి ఉదయ్ కుమార్, ధీరావత్ శాంత, జమ్ముల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు పేదలకు నిత్యావసర సరుకులు

# పంపిణీ చేసిన ఇంతియాజ్ అహ్మద్

**1500 రూ విలువగల మరో 2 లక్షల రూపాయల నిత్యవసరాలు పంపిణీ**

**అభినందించిన మౌలానా బకయతుల్లా,డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్**






**భువనగిరి,మార్చి20(ప్రజాజ్యోతి):**పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం,కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రెండవ రోజైన గురువారం నాడు మైనార్టీ వెల్ఫేర్ సొసై టీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు,పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇస్లాంపుర మసీదు మౌలాన బకయతుల్లా, డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్ లు మాట్లా డుతూ సామాజిక సేవా కార్య క్రమాల్లో,భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు,సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల సేవలను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు వారు చేపట్టాలని అల్లాహుతా లను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.వీరు ఇరువురు సోదరులు పట్టణ ప్రజలకు చేస్తున్న,సామాజిక సేవలకు ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారా లు అందజేస్తామని అన్నారు. అనంతరం,మైనార్టీ వెల్ఫేర్ సొసై టీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,జిల్లా ఉపాధ్యక్షు డు ఇస్తీయాక్ అహ్మద్ లు,మాట్లాడుతూ.. నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుం బాలకు ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా లాగే,ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు సుమారు నాలుగు లక్షలతో ఒక్కొక్కరికి రూ.1500 విలువ గల నిత్యావసర సరుకులు రెండు రోజులపాటు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తమ పై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుం బాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరా బాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించా లన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్య క్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సయ్యద్ రఫీఖ్ అహ్మద్,కామ్రాన్ హుస్సేన్,ఎండీ ఎండీ.మోఖ్తార్ అహ్మద్,షకీల్, రిదా మరియం కాఫ రా నాజ్ ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.







## ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించి... చిరు వ్యాపారుల క్షేమం తలంచి

**ఫ్లైఓవర్ కింద అత్యాధునిక మార్కెట్ ఏర్పాటు - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సబ్ కలెక్టర్, డీఎస్పీ లతో కలిసి పరిశీలన**

**మిర్యాలగూడ, మార్చి 20,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను తొలగించుటకు, అదే సమయంలో చిరు వ్యాపారుల సంక్షేమం కోసం, వాహనదారుల లబ్ధికోసం ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న ఖాళీ స్థలాన్ని వినియోగంలోకి తీసుకువచ్చి సకల సౌకర్యాలతో మార్కెట్ నిర్మాణం చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) సంకల్పించారు. దానిలో భాగంగా గురువారం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు లతో కలిసి హనుమాన్ పేట ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామికంగా రోజురోజు అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడలో గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవన్నారు . హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ప్రధాన రహదారి ముఖ్యంగా సాగర్ రోడ్ లో విపరీతమై న ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారుల తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యా దులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పదం లేదన్నారు.చిరు వ్యాపారు లు,తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద వృధాగా ఉన్న ఖాళీ స్థలం లో అన్ని సౌకర్యాలతో ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించా



మన్నారు. కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసి బి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశము కల్పిస్తున్నా మన్నారు. సమస్యను దృష్టిలో ఉంచుకొని మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికిసహకరించాలని కోరుతున్నామ న్నారు. పండ్లు,కూరగాయల విక్రయించే చిరు వ్యాపారులకు అన్ని సౌకర్యాలతో మార్కెట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ కే.హరి బాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్ డిఇ వెంకన్న, ఎంపీడీవో శేషగిరి శర్మ, వన్ టౌన్ సిఐ మోతీరాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్

**ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది**

**ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కి తొలిమెట్టు**

**రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్గొండ మార్చి 20(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్లో ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లములలో నీళ్లు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్ఎల్ బి సీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చని స్పష్టం చేశారు. వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండ లో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏ టి సి లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు. నూతన హైకోర్టు భవనాన్ని, 2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. రుణమాఫీ కింద నల్గొండ జిల్లాలో 2400 కోట్లు మాఫీ చేయడం జరిగిందని అన్నారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాలేశ్వరం కృంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. బడ్జెట్లో ప్రస్తావించని అంశాలను సైతం తమ ప్రభుత్వం చేపడుతుందని, జిల్లాను అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని, ఎస్ ఎల్ బి సి ని పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం జిల్లాలో 973 ఇండ్లు కట్టినప్పటికీ ఏ ఒక్క గృహ ప్రవేశం చేయలేదని , కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వేసవిలో ఒక ఎకరం పంట ఎండిపోకుండా రబి పంటలకు సాగునీరూ అందిస్తున్నామని, అలాగే తాగునీటికీ, విద్యుత్తు ఇబ్బందులేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఈ ప్రెస్ మీట్ లో ఉన్నారు.

# డ్రగ్స్,గంజాయి లను యువత తరిమికొట్టాలి

**- 2 కె రన్ లో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రవినాయక్**

**మిర్యాలగూడ, మార్చి 20, ( ప్రజాజ్యోతి ):**డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలను నేటి యువత తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు.భగత్ సింగ్ స్మారక విద్యార్థియువజనోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2 కే రన్ నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగ మించి చదువులో,సేవా కార్యక్రమాల్లో,క్రీడా రంగా ల్లో ముందుండాలన్నారు. మాదక ద్రవ్యాల వలన యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందనిఆ మత్తులో ఎవరూ పడకూడదన్నారు. విద్యార్థులను,యువతను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు నిజమైన నివాళి అంటే యువత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల ను,మతోన్మాదం మీద పోరాటం చేయటమే అని అన్నారు.భగత్ సింగ్ మతోన్మాదం మీద ఆనాడే పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతో న్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు అవినీతి, మతోన్మాదం, డ్రగ్స్,గంజాయి,అశ్లీల




సినిమాలు,కార్పొరేట్ క్రీడలు,అత్యాచారాలు,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, మద్యం, కల్తీ, ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతలమీద దేశంలో విద్య కషాయి కరణకు వ్యతిరేకంగా విద్యార్దులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్ ,సైదానాయక్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్ల భిక్షం,ఎస్ఎఫ్ఐదామరచర్లమండలకార్యదర్శివీర న్న ,రమేష్,శివ,వంశీ,రాజు,అఖిల్,మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**- సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

**హాలియా,మార్చి20(ప్రజా జ్యోతి) :**ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు అసెంబ్లీ మంత్రివర్గం ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అనుముల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవల్లి రంజిత్ ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో ఆర్ అండ్ బి విశ్రాంత భవనం ఆవరణలో గురువారం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చారిత్రకమని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,ఎడవల్లి సోమశేఖర్,తక్కెళ్ళపల్లి సైదులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు



మజహర్ మోహినుద్దీన్,చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు మాదిగ,నెర్మటీ వెంకటరెడ్డి,పాండు నాయక్, ఎడవల్లి రాంబాబు,బొంగరాల యేసురాజు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత హత్యను ఖండించిన ఎమ్మెల్యే మందుల

**కక్షపూరితమైన హత్య రాజకీయాలు తగవు**

**బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం**

**చక్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే**

**తుంగతుర్తి, మార్చి 20,(ప్రజా జ్యోతి):**నూతనకల్ మండల పరిధిలోని మిరియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మేంచు చక్రయ్య హత్య చాలా దారుణమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఖండించారు. మిర్యాల గ్రామానికి చెందిన మేంచు చక్రయ్య ను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు రాజకీయ కక్షతో హత్య చేసిన విషయం తెలిసిందే. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్ గురువారం మృతుడి గ్రామానికి చేరుకుని చక్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన భార్యను మరియు వారి కుటుంబీకులను పరామర్శించి రూ. లక్ష ఆర్థిక సహాయం అందజేసి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన %శ్రీ%మాట్లాడుతూ.... మంచి మనిషి పదిమందికి సహాయం చేసే చక్రయ్య ను ఇలా రాజకీయ కక్షతో హత్య చేయడం దారుణం అన్నారు. ఇట్టి విషయాన్ని నిండు అసెంబ్లీలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఈ హత్యలో ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదని, చట్టపరంగా వారికి శిక్ష పడుతుందని హెచ్చరించారు.ప్రశాంతమైన ఈ ప్రాంతాలలో కక్షపూరితమైన రాజకీయాలు తగదని హితవు పలికారు. ఇలాంటి ఘటనలు



పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్లక్ష్య వైఖరి చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకొనేలా ముఖ్యమంత్రికి తెలియజేస్తామని పేర్కొన్నారు.ఆయన తో పాటు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి,వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, ఎల్సోజు నరేష్,దాసరి శ్రీను, పాల్వాయి నాగరాజు, ఇరుగు కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పది పబ్లిక్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి...

**నేటి నుంచి పది పబ్లిక్ పరీక్షలు ప్రారంభం**

**నాంపల్లి మండల ఎంఈఓ మల్లికార్జున రావు**



**నాంపల్లి,మార్చి,20(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో మార్చి 21గురువారం నుంచి జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు నాంపల్లి మండల విద్యాధికారి కె. మల్లికార్జునరావు పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రెండు సెంటర్లలో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180మంది విద్యార్థులు, ఆదర్శ పాఠశాలలో 165మంది మొత్తం 345మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్షలకు సన్నద్ధం కావాలని, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.

## వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు



**నాంపల్లి, మార్చి,20(ప్రజా జ్యోతి):**మండలంలోని మహమ్మాదాపురంలో పర్వత శిఖరంపై వెలసిన శ్రీ పెనివాలాద్రిస్థిత శ్రీ సీతారామచంద్ర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మధ్య స్వామి వారికి భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, కట్న కానుకలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. పెద్దలు, యువకులు, చిన్నారులు సంతోషంతో రథం తాడుతో లాగారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు కోలాటం ఆటపాటలతో డిజె సప్పుళ్ళతో అలరించారు. రథోత్సవం కార్యక్రమానికి స్థానికులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు పున్ రెడ్డి నరసింహారావు, వెంకట్ బాబు, దేవాలయ కార్యనిర్వహణాధికారి జె. జయ రామయ్య, వంశం పారంపర్య అర్చకులు వింజమూరి రంగాచార్యులు, దేవాలయ అభివృద్ధికి సలహా సహకారాలు అందించి భక్తులు మారుపాక యాదయ్య, ఐతరాజు పండరినాథ్, రాశిక శ్రీరాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ ను కలిసిన తెలంగాణ గెజిటెడ్ సంఘం ఉద్యోగులు



**కోదాడ టౌన్, మార్చి 20 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ పక్షాన భారీ నీటిపారుదలపౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని గురువారం కోదాడ పట్టణంలో మంత్రి నివాస మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా 2025 డైరీని మంత్రి చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి, సెక్రటరీ పాండు, ట్రెజరర్ రవికుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ స్వప్న రమేష్ కల్చరల్ మల్సూర్ తొందర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధిలో మహిళల చదువు కీలకం

**సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలి**

**మహిళ చదువుకుంటే కుటుంబంతో పాటు సమాజం దేశమే అభివృద్ధి చెందుతుంది**

**చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యం కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల**

**ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించిన మంత్రి**



నల్గొండ మార్చి 20(ప్రజాజ్యోతి ప్రతినిధి): మహిళ చదువుకుంటే కుటుంబంతో పాటు, సమాజం, తద్వారా దేశమే అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని, అంతేకాక బయోటెక్నాలజీ ల్యాబ్ ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు సెల్ ఫోన్ ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్ తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏ టి సి ని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థినీ లు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు మాట్లాడగా, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం మంత్రి ఎస్ ఎల్ బి సి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు. వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ఉన్నారు.



# ఘనంగా ఈటెల రాజేందర్ పుట్టినరోజు వేడుకలు

మోతె మార్చి 20 (ప్రజా జ్యోతి ):ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిజెపి పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ పుట్టినరోజు వేడుకలను మోతె మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం మోతె మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో నాయకులతో కలిసి కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కనగల నారాయణ, రంగా నాయక్, సుధాకర్ రెడ్డి,పురుషోత్తం, రాజేంద్ర వెంకటేష్, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మెటీరియల్ అందజేత

నాంపల్లి,మార్చి,20(ప్రజా జ్యోతి):మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ భౌతిక శాస్త్రం లెక్చరర్ సురేష్ ఆధ్వర్యంలో మరియు నాంపల్లి వ్యాపారవేత్త కుదుబ్బా ఆధ్వర్యంలో మండలంలోని ముష్టిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ తదితర వస్తువులతో కూడిన మెటీరియల్ అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినాన ప్రతి ఒక్కరికి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం

**స్వతంత్ర భారత దేశ చరిత్రలో 84 శాతం మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ**

**ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అద్భుతమైన పరిపాలన అందిస్తుంది**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి**

**నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**మఠంపల్లి మార్చి 20 ప్రజా జ్యోతి:** తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజు (మార్చి-30) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం మఠంపల్లి మండలంలో మట్టపల్లి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ ఈఓ, ధర్మకర్తలు సాదర స్వాగతం పలికారు.పూజార్లు వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.అనంతరం పంచాంగ శ్రవణం కొరకు స్థల పరిశీలన,సభా ప్రాంగణ ప్రదేశాన్ని,వాహనాలను నిలుపు స్థలాన్ని అధికారులతో కలసి పరిశీలించారు.తదుపరి మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం నందు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నుండి రాష్ట్రంలోని 84 శాతం జనాభాకి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని ఆహ్వానించామని తెలిపారు.గతంలో ప్రజలకి ఇచ్చిన దొడ్డ రకం బియ్యం ప్రజలు తినకుండా 5 రూపాయలకే కోళ్ల ఫారం లకి, అమ్మటం జరిగి దుర్వినియోగం అయ్యాయని అందుకే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇచ్చి విప్లవాత్మక మార్పు తీసుకరాబోతున్నమని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికైన మొదటి రోజు నుండి ప్రజలకి ఉపయోగపడే విధంగా అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నామని తెలిపారు.హుజూర్నగర్ నియోజకవర్గం,కోదాడ నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్టి జోన్ 2 రేంజ్ ఐజీ సత్యనారాయణ,ఎస్పీ నరసింహ,అదనపు కలెక్టర్ పి.రాంబాబు,ఆర్డీఓ శ్రీనివాసులు,ఈఓ నవీన్,ఆలయ ధర్మ కర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.